# వలపు మలుపు తిరిగితే

శ్రీమతి స్వర్ణా సుధాకర్

గతాన్ని తలచుకొని... 'అరె! అప్పుడలా చేసుంటే.. వాళ్ళు చెప్పినట్లుగా వినుంటే...' అని నిట్టూర్పులు విడవడం వలన ప్రయోజనం ఉండదని తెలిసినా... అప్పుడప్పుడూ అలా అనుకోకుండా ఉండలేకపోతున్నానీ మధ్య.

పెళ్ళయిన ఓ రెండు సంవత్సరాలు హాయిగానే గడిచిపోయాయి.

కానీ రాను, రానూ సంసారంలో సరిగమలకు బదులుగా సణుగుళ్ళు...

సరదాల స్థానే... చిలిపి, చిలిపి జడివానలూ మొదలై తరచూ అసంతృప్తికి లోనవుతుంది నా మనసు.

ఉదయాన్నేనగా వెళ్ళిన పతిదేవుడు తిరిగ్గా పొద్దువాలేక ఇంటికొస్తే... ఊరుకాని ఊర్లో... భాషరాని ప్రాంతంలో రోజంతా ... బిక్కుబిక్కుమంటూ ఒంటరి పక్షిలా ఉండే నేను... ఆయన వచ్చేసరికి నవ్వుతూ... తుళ్ళుతూ స్వాగతమెలా పలకగలను...?

'ప్రతిమా! పెళ్ళికి ముందే నీకీ విషయం చెప్పేను. అప్పుడేమో... 'ఎంత దూరమైనా మీతో ఉండటం నాకిష్టమే అన్నావు. ఇప్పుడిలా విసిగిస్తున్నావు...' అంటూ 'ట్రాన్స్‌ఫర్ చేసుకోడానికి వీలవ్వదా?' అనడిగిన నామీద విరుచుకుపడ్డాడు ఉదయాన్నే!

'అది కాదండీ! చాలాదూరం వెళ్ళాల్సి వస్తుంది అన్నారు మీరు.

దూరమంటే ... ఏ కలకత్తానో... బొంబాయో... మద్రాసో అనుకున్నాను. కానీ ... మరీ ఇటువంటి ఊర్లో ఉండాల్సి వస్తుందనుకున్నానా...? పైనా ఏ రెండు సంవత్సరాలో ఉంటే సరిపోవచ్చునుకున్నాను కానీ... మీకు ఇక్కడే సెటిలవ్వాలన్న ఉద్దేశముందని కలగనలేదే...? నేనూ కాస్త కోపంగానే అన్నాను.

'ఇదిగో ఈ దబాయింపే వద్దంటాను. ఉద్యోగాల వేటలో స్వదేశాన్ని విడిచి ఎందరో విదేశాలకు వలసపోతుంటే ... పొరుగు రాష్ట్రంలో ఉండటానికి నువ్వింత ఇదైపోతావెందుకూ?

ఇంకా మన అదృష్టమనుకోవాలి. నాతోపాటు డిగ్రీ తీసుకున్న ఎందరో ఇంకా జాబ్స్ రాక అష్టకష్టాలూ పడుతున్నారు.

ఎక్కడో ఒకచోట... బ్రతుకులో స్థిరపడ్డామని సంతోషించాలి.

అయినా మీ ఆడవాళ్ళ తీరే అంత!

ఉద్యోగం వచ్చేవరకూ ఒక ఏడుపు...

వచ్చేక మరో ఏడుపు... ఏనాడైనా ఉన్నదానితో తృప్తి పడతారా...?

అసలు నీకో విషయం తెలుసా...? లోకంలో అందరికంటే అదృష్టవంతులు ఎవరనుకున్నావు...? ఉన్నదానితో సర్దుకుపోయేవాళ్ళా, తృప్తి పడేవాళ్ళానూ ...

ఈ నిజం ఎంతమంది గ్రహించగలుగుతున్నారూ..

... ఒక్కటి మాత్రం గుర్తుంచుకో...

ఎటూ తప్పనప్పుడు జీవితంతో రాజీపడడం నేర్చుకోవాలి. అలా కాకుంటే బ్రతుకే ఓ నరకమౌతుంది.

**'ఆ అమ్మాయిని తప్ప నా జీవితంలోకి మరొకరిని ఆహ్వానించలేనక్కా!' నా గుండె తరుక్కుపోయింది. అటు చూస్తే చిన్నాన్న పట్టినపట్టు విడవకుండా కూర్చున్నాడు. చూస్తూ ఊరుకుంటే లాభం లేదని...నాన్నను ఆశ్రయించాను.**

చెప్పు! నేను ఈ ఉద్యోగం చెయ్యాలా... వద్దా?

ఒకవేళ నీకు ఇష్టం లేకపోతే చెప్పు. వెంటనే వెళ్ళి రిజైన్ చేసి వస్తా.

ఆ తరువాత ఉద్యోగం వస్తుందో లేదో గ్యారంటీ లేదు కాబట్టి హాయిగా ఊళ్ళో కూర్చుని వ్యవసాయం చేసుకుంటాను.

నేను పనిలోనే పరమాత్మను వెతుక్కునేవాణ్ణి. ఖాళీగా కూర్చోవాలంటే బాధకానీ... ఏ పని చేయడానికైనా సిద్ధమే! ఎటొచ్చీ మనశ్శాంతి కావాలంతే! అంటూ ఆగాడు.

'మై గ్రేట్ గాడ్... ఓ చిన్నమాటకు ఇంత ఉపన్యాసమా...?

బుద్ధి గడ్డితిని అడిగేను' అనుకుంటూ మనసులోనే నన్ను నేను బాగా తిట్టుకున్నాను.

ఇటువంటి సమయాల్లోనే నాన్నగారి మాటను పెడచెవిన పెట్టినందుకు బాధ కలిగేది.

ఒక విధంగా చెప్పాలంటే నేను ప్రదీప్‌ని పెళ్ళి చేసుకోవడం దాటికి ఇష్టంలేదనే చెప్పాలి.

'అబ్బాయి చదువూ... అందం... అన్నీ బాగానే ఉన్నా... మరీ వెనక తండ్రి తప్ప ఎవరూ లేరమ్మా!

అదీగాక ఆ వచ్చే ఉద్యోగం కూడా మన రాష్ట్రంలో రాదట... ఎంతదూరం వెళ్ళాల్సి వస్తుందో ఏమో! ఆలోచించు' అన్నారు.

నిజం చెప్పొద్దూ...?

'లవ్ ఎట్ ఫస్ట్ సైట్' అంటారూ...? అదంటే ఏమిటో ప్రదీప్‌ని చూడగానే అనుభవంలోకి వచ్చింది.

కానీ... నా గుండె గూటిలోని ఆ మాటను అమ్మానాన్నల దగ్గర ఎలా విప్పిచెప్పగలను...?

అందుకే... 'కట్నాలూ, కానుకలూ అంటూ వేధించే వాళ్ళయితే మనకు బాధకానీ... ఇలా వెనక ఏ బాదరబందీ లేని వాళ్ళొస్తేనే ఈ కాలంలో సుఖం కదా డాడీ! పైగా వాళ్ళకై వాళ్ళే కోరి మరీ వస్తేనూ...'' అంటూ తలెత్తిన నేను, అనుమానంగా నా వంక చూస్తున్న ఆయన్ని చూసి మాటలు మింగేసాను.

నా అభిప్రాయాన్ని చూచాయగా తెలుసుకున్న నాన్నగారు మరి మాట్లాడలేదు.

అమ్మమాత్రం, 'బేబీ పెళ్ళంటే నూరేళ్ళపంట. కోరి వచ్చేరు కదా... నాన్నకు ఎక్కువ బరువులేదని ఒప్పుకున్నావేమో... మళ్ళీ ఆలోచించమ్మా' అని హెచ్చరించింది. అయినా నా మనసు మారలేదు.

ఆ తరువాత పెళ్ళై ఇక్కడికి వచ్చేక... నా ఎన్నిక సమంజసమైనదే అని గర్వపడిన క్షణాలూ లేక పోలేదు.

ఎందుకంటే... చక్కని ఆలోచనలూ... ఉన్నతమైన అభిప్రాయాలూ... మంచి మనసూ ఉన్న వ్యక్తి ప్రదీప్.

ఎటొచ్చీ... ఇదిగో... ఇలా సిద్ధాంతాలంటూ ఉపన్యాసాలు మొదలెడితేనే... 'అయ్యో! నాన్న మాట వినాల్సిందే' అని కోపంతో గొణుక్కుంటూ ఉంటాను.

ఏం మాట్లాడకుండా మౌనంగా ఉన్న నన్ను చూస్తే ఏమనిపించిందో... మెల్లగా దగ్గరకొచ్చి నా కళ్ళలోకి చూస్తూ... 'ప్రతిమా! అయామ్ వెరీ సారీ! కటువుగా మాట్లాడి నీ మనసు బాధపెట్టాను కదూ...?

నాకు తెలుసు... నువ్వెంత బోర్‌గా ఫీలౌతున్నావో! అందుకే నా మాట విను. నేను బుక్స్ తెస్తాను. కన్నడం నేర్చుకో... ఆ తర్వాత మెల్లమెల్లగా ఇరుగూ పొరుగు వాళ్ళతో స్నేహం కలుపుకో... అప్పుడు ఈ సమస్యే రాదు. ఏం...?

సాయంత్రం రెడీగా ఉండు. పని త్వరగా పూర్తి చేసుకొని వస్తాను. అలా ఎటైనా తిరిగొద్దాం' అంటూ వెళ్ళారు. 'అప్పుడే పదయింది. ఇప్పుడో... ఇంకాస్సేపట్లోనే...' అనుకుంటుండగానే కాలింగ్ బెల్ మోగింది.

'అనుకుంటుండగానే వచ్చేరే...' అంటూ తలుపుతీసిన నేను ఎదురుగా ఉన్న విక్రమ్‌ని చూసి... సంభ్రమాశ్చర్యాలలో మునిగిపోయాను.

''విక్రమ్! హౌ నైస్...'' సంతోషంగా వాడి చేతిని పట్టుకొని ''రా!'' అంటూ లోనికి దారి తీసాను.


''చాలా రోజులైంది కదూ నిన్ను చూసి...! నువ్వు ఇప్పుడప్పుడే రావు అని పెదనాన్న చెబితే చూడాలనిపిం

చి వచ్చేశావక్కా!'' అంటూ నా వెనకే వచ్చేడు.

''చాలా మంచి పని చేశావు. ఇంకో విషయం చెప్పనా...? మా పెళ్ళయ్యాక మా ఇంటికి వచ్చిన మొదటి అతిథివి నీవే'నంటూ... వాడికి బాత్‌రూం చూపించి... వాడికిష్టమైన బజ్జీలు చేసే ప్రయత్నంలో పడ్డాను.

కాళ్ళు కడుక్కొని వచ్చి... ఆ మాటా... ఈ మాటా చెప్తూ... నా వెనకే తిరిగే వాడిని చూస్తే మా చిన్నతనం గుర్తుకొచ్చింది.

విక్రమ్ మా చిన్నాన్న కొడుకు. చిన్నప్పుడు



మేమిద్దరం నాన్నమ్మ దగ్గరే పెరగడంవల్ల... చుట్టరికాన్ని మించిన ఆత్మీయత మా మధ్యనుంది.

ఓ మూడురోజులు కబుర్లతోనే కాలక్షేపమైంది.

నాలుగోరోజు సాయంత్రం 'అలా తిరిగొస్తానక్కా! నువ్వూ వస్తావా?' అన్నాడు.

''ఊహూ... నీకు తెలుసుగా నాకు చలి పడదని...? దానికితోడు మీ బావ ఈరోజు త్వరగా కూడా వస్తానన్నారు. నువ్వెళ్ళు'' అన్నాను.

ఓ గంటలో తిరగొస్తానన్న మనిషి.. బాగా ప్రొద్దుపోయాక మొహం వేళ్ళాడేసుకుని వచ్చాడు.

తిరిగి... తిరిగి అలిసిపోయాడనుకున్నాను నేను.

కానీ భోజనాలు దగ్గర కూడా పరధ్యానంగా ఉన్న వాణ్ణి చూసి... ''ఏమోయ్! మీ తమ్ముణ్ణేమైనా అన్నావా...? చాలా డల్‌గా కనిపిస్తున్నాడు...?'' అంటూ ప్రశ్నించాడు ప్రదీప్!

''బాగుందండీ! నాకిదే పనా...? మిమ్మల్నంటే అంటాను కానీ, మా తమ్ముడితో ఎందుకు గొడవపెట్టుకుంటానూ...? అందులోకీ వాడు నా ముద్దుల తమ్ముడు కూడానూ'' అన్నాను కవ్వింపుగా.

''అంటే... నేనంటే ఇష్టం లేనట్లుగా...?'' అంటూ గుర్రుగా చూసారు నావంక.

ఆయన్నలా మాటల్లోకి దింపి... కోపాన్ని తెప్పించడం నాకో సరదా.

మా గొడవలో మేముండి వాడు ఎప్పుడు అక్కణ్ణుంచి జారుకున్నాడో... ఇరవై నిమిషాల వరకూ గమనించనే లేదు.

నా మూడ్ బాగుంటే ఆయనతో కాస్సేపు వాదులాడేదాన్నే కానీ... నా మనసు నిండా 'వాడిలో సడన్‌గా ఇంత మార్పు ఎందుకొచ్చిందా?' అన్న ఆలోచనే ఉండడంవల్ల ...''నేనేదో సరదా కన్నాను వాడి మూడ్ మార్చడానికి... దానికే ఇంతిదైపోవాలా?'' అంటూ విక్రమ్ ఉన్న గదిలోకెళ్ళాను.

వాడు నా ఉనికిని కూడా గుర్తించనంత దీర్ఘాలోచనలో మునిగున్నాడు.

విక్రమ్ డిగ్రీ కంప్లీట్ చేసి 'లా' చేస్తుండగా ఒకమ్మాయిని ఇష్టపడి... పెళ్ళి చేసుకోవాలనుకున్నాడు.

సంగతి తెలిసిన మా చిన్నమ్మా... చిన్నాన్నా 'ససేమిరా వీల్లేదం'టూ మొండిపట్టు పట్టేరు.

విక్రమ్ చూస్తే... ఆ అమ్మాయితో పెళ్ళి కాకుంటే.. పిచ్చి వాడయ్యేలా ఉన్నాడు.

'ఆ అమ్మాయిని తప్ప నా జీవితంలోకి మరొకరిని ఆహ్వానించలేనక్కా!' అంటూ బావురుమన్న వాణ్ణి చూస్తే నా గుండె తరుక్కుపోయింది.

అటుచూస్తే చిన్నాన్న పట్టినపట్టు విడవకుండా కూర్చున్నాడు.

చూస్తూ ఊరుకుంటే లాభం లేదని... నెమ్మదిగా నాన్నను ఆశ్రయించాను.

కులం ఒకటే కావడంవల్ల... నాన్న వెంటనే తలూపి రంగంలోకి దిగడం... చిన్నాన్న దిగిరావడం జరిగినా... 'జాతకాలు కలవలేదం'టూ వందన తల్లి అడ్డుచెప్పడంతో అక్కడితో ఆగిపోవాల్సి వచ్చింది.

వందన తల్లికి నచ్చజెప్పచూస్తే... 'ఈ సంబంధం చేసుకొంటే తన శవమే చూడాల్సి వస్తుందని' ఆమె వార్నింగివ్వడంతో అందరమూ ఆశ వదులుకున్నాము.

ఆ తరువాత వందన తండ్రికి ట్రాన్స్‌ఫరై అక్కడినుంచి వెళ్ళిపోయింది.

విక్రమ్ మామూలు మనిషి కావడానికి సంవత్సరం పైనే పట్టినా... పెళ్ళిమాట మాత్రం ఎత్తనీయడం లేదు వాడు.

'వాడి మూడ్ బాగుంది... ఈ సారైనా తప్పక ఒప్పించాలి' అని వచ్చినప్పటినుంచీ అనుకుంటూనే... మళ్ళీ మానిన గాయాన్ని రేపినట్లౌతుందని ఎప్పటికప్పుడే ఆ విషయాన్ని ఎత్తకుండా జాగ్రత్తపడుతూ వచ్చాను ఈ నాలుగురోజుల్లోనూ ఎన్నోసార్లు.

''అక్కా! అక్కడే నిలబడిపోయావే! రా!'' అంటున్న వాడి మాటలతో ఆలోచనలను వదిలి ... వాడి దగ్గరగా వెళ్ళి మొహంలోకి చూసాను.

ఈ నాలుగైదు గంటల్లోనే ఇంత మార్పా...?

పీక్కుపోయిన మొహం... ఉబ్బిన కళ్ళు... వాడు బాగా ఏడ్చినట్లుగా సాక్ష్యం చెప్పాయి.

"విక్రమ్! ఏమైంది బాబూ..." అన్నాను ఆందోళనగా...

"వందన కనిపించిందక్కా!" అన్నాడు అదోలా...

"ఏ వందనా...?" అంటూనే ఆగిపోయాను ఆ ప్రశ్న ఎంత అసమంజసమైనదో గుర్తుకొచ్చి.

వాడేం మాట్లాడకపోయేసరికి... మళ్ళీ నేనే అందుకున్నాను. "ఎక్కడ చూసావూ...? మాట్లాడేవా...?" అంటూ...

"బజార్లో గాజుల షాప్‌లో కనిపించిందక్కా! దూరం నుంచి చూసి 'తనా... కాదా?' అనుకుంటూ దగ్గరకెళ్ళాను. నన్ను చూడగానే తెలియనట్లే మొహం పెట్టింది బాధగా అన్నాడు.

"బాగుంది. నిజంగానే నిన్ను గుర్తుపట్టలేదేమో! ఎందుకంటే నువ్వు గమనించావో లేదో కానీ నీలో చాలా మార్పొచ్చింది" అన్నాను.

"నన్ను గుర్తు పట్టలేదు. మాట్లాడించలేదని కాదక్కా నా బాధ.

నేను లేనిదే బ్రతుకే లేదని ఎన్నెన్నో బాసలు చేసిన మనిషి... ఈ రోజు నన్ను మరచిపోయి అంత హాయిగా ఎలా ఉండగలుగుతుందీ అనే!

నిజం చెప్పాలంటే నాలో మార్పు ఎలా ఉన్నా ఆమెలో మాత్రం నిజంగానే చాలా మార్పొచ్చింది. అయితే మాత్రం ఆమెను నేను గుర్తుపట్ట గలిగేనా... లేదా...?

బహుశా నన్ను పూర్తిగా మర్చిపోయి ఉంటుందిలే...

చూస్తేనే తెలుస్తుంది... బాగా ఒంటేక మౌనంగా బయటికొచ్చేశాను.

వరుసగా వారం రోజులు చాలా భారంగా నడిచేయి.

ఉదయమే లేచి స్నానమదీ కానిచ్చి... బలవంతంగా నాలుగు ముద్దలు తిని బయటికెళ్ళి మళ్ళీ ఏ సాయంత్రమో వచ్చేవాడు.

వచ్చినప్పుడున్న హుషారంతా ఏమయిందోకానీ ఒక్కరోజు దిగులుగా... మరోరోజు చిరాకుగా ఇలా ఒక్కోసారి ఒకోలా ఉండేవాడు.

ఏమైనా అడిగినా పరాగ్గా సమాధానం చెప్పడం, ఎటో చూస్తూ ఉండిపోవడం...

వాడొచ్చిన సంతోషం 'మాయమై...'వాడు రాకుండా ఉన్నా బాగుండునే' అని కూడా అనుకున్నాను ఎన్నోసార్లు.

ఒకరోజు ఉండబట్టలేక... అదేమాట ప్రదీప్‌తో చెప్పి... కంటతడి పెట్టుకున్నాను.

"ఈ మాత్రం దానికే ఇంత వర్రీ అయితే ఎలా? నేనూ గమనిస్తూనే ఉన్నాను. తనకు తానై ఈ విషయం ఎత్తుతాడేమోనని. రెండు రోజులు చూసి... మెల్లగా మనమే కదుపుదాం" అంటూ నచ్చచెప్పాడు.

ఓరోజు ఉదయం విక్రమ్‌ని మాటల్లోకి దింపి... వందనను గూర్చి ప్రశ్నించాడు ప్రదీప్.

ఆ పేరు వినగానే మండిపడుతూ... "ఆ పేరు కూడా నా దగ్గర ఎత్తొద్దు... బావా! అసలీ ఆడవాళ్ళ నైజమే అంతేమో... ఒకప్పుడు నేను లేకపోతే బ్రతుకే లేదన్నట్లుగా నమ్మించింది. ఇప్పుడు గతాన్ని పూర్తిగా మరిచి... వేరొకరితో హాయిగా కాపురం చేసుకుంటుంది.

ఆమె ప్రేమ నిజమని నమ్మి నేను మోసపోవడమే కాదు... ఒక విధంగా పిచ్చివాణ్ణయ్యాను" అంటున్న వాడి కళ్ళు కన్నీటి చెలమలయ్యాయి.

"బాగుంది... మరెవరినో పెళ్ళి చేసుకొని హాయిగా ఉన్నంత మాత్రాన నిన్ను పూర్తిగా... మరిచిపోయిందని ఎలా అనుకుంటున్నావు...?" సూటిగా ప్రశ్నించాడు ప్రదీప్.

"కొన్ని విషయాలు గ్రహించడానికి మాటలతో పనిలేదు బావా...?" అంటున్న ఆ కళ్ళలో తొంగిచూసిన కసి... నా దృష్టిని దాటిపోలేదు.

"నువ్వామెను నిజంగా ప్రేమించేవా...?"

"ప్రేమించబట్టే కదా ఈ బాధ. లేకపోతే ... నేనూ ఆమెలా ఎవరో ఒకరిని చేసుకొని సుఖంగా ఉందును."



ఎవరు?

ఓసారి ఇద్దరు ప్రముఖ రచయితలు ఓ చోట కలుసుకున్నారు.

"మీరు వ్రాసిన నవల చదివాను. చాలా బావుంది."

ఇంతకీ ఎవరు వ్రాసిచ్చారు మీకు అది?" అడిగాడు రచయిత రఘు.

"మీ కామెంటుకు థాంక్స్! కానీ అది మీరు ఎవరు చదువుతుంటే విన్నారు" తిరిగి ప్రశ్నించాడు రెండో రచయిత శ్యామ్.

—మోపిదేవి నరసింహారావు
(మహబూబాబాద్)

"అంటే... మీ పెళ్ళి కాకపోతే లైలా... మజ్నూల్లా ఒకర్నొకరు తలుచుకుంటూ... జీవితాలనంతం చేసుకోవాలని బాసలు చేసుకున్నారా...?" కాస్తంత కటువుగానే ప్రశ్నించేడు ప్రదీప్.

"బావా!" విక్రమ్ గొంతులోని ఆవేదన నన్ను కదిలించినా... ఆ ఇద్దరి మధ్యా కలుగజేసుకోవడం ఇష్టలేక మౌనంగా ఉండిపోయాను.

"ఔను విక్రమ్! నువ్వు ప్రతిరోజూ ఎక్కడికెళ్ళున్నావో... ఏం చేస్తున్నావో గమనిస్తూనే ఉన్నాను.

రోజూ నువ్వెళ్ళి వందన ఇంటిచుట్టూ ప్రదక్షిణాలు చేయడం..." అంటున్న అతని మాటలకడ్డొస్తూ... "వందనతో ఒక్కసారి మాట్లాడాలని..." అంటూ




తృప్తి

గ్రామాల్లో ప్రజల పేదరికం, బాధలు, కష్టాల కడగళ్లు చూసి నీరైపోతున్నాడు అమితాబ్.

"ఎలక్షన్ కాంపైన్‌వరకు నాకూ తెలీదు వీళ్లు ఇన్నేసి బాధలు పడ్తున్నారని. నాకే కాదు మీకూ తెలీదు. కళ్లతో చూస్తే తప్ప—" అంటూ విచారిస్తాడు. "రాజకీయాల్తో దేశాన్ని బాగు చేయలేనని నాకు బాగా తెల్సొచ్చింది. నా తృప్తికోసం నేను— సొంత డబ్బుతో నా నియోజకవర్గానికి చాలా ప్రయోజనాలే చేసాను. అదెంతలేండి... సముద్రంలో నీటిబొట్టంత! అంతే—" అంటూ నిర్లిప్తంగా ముగిస్తాడు.

భలే నాయకుడు!

సుధ





## నిప్పులు

సుబ్బారావు టిఫిన్ చేద్దామని హోటల్‌కి వెళ్ళి సర్వర్‌ని పిలిచి "వేడిగా ఏమ్ ఉన్నాయ్?" అన్నాడు.

"వేడిగా పెనంలో నిప్పులు ఉన్నాయ్" అన్నాడు పెద్దజోక్‌లాగా సర్వర్.

వళ్ళు మండిన సుబ్బారావు "ఒక ప్లేటు నిప్పులు తీసుకొనిరా ఏంటి అలా చూస్తున్నావు తీసుకొనిరా" అని గద్దించాడు. పరుగున లోపలికి వెళ్ళి తీసుకొచ్చాడు. టేబిల్ మీద పెట్టాడు. వెంటనే సుబ్బారావు జేబులోంచి సిగరెట్ తీసుకుని వెలిగించి "థ్యాంక్స్" అంటూ వెళ్ళిపోయాడు.

—జి.వాసు (ఖమ్మం)

గొణిగాడు విక్రమ్.

"మాట్లాడడం కాదు... ఒకనాటి మీ ప్రేమను గుర్తుచేసి... ఆమెను నిందించాలని...?" మొదటిసారిగా ప్రదీప్‌లోని మరో వ్యక్తిని చూస్తున్నాను.

"ఊహు... ఊరికే కలవాలని! అంటూ తలొంచుకున్నాడు విక్రమ్.

"అలా అన్జెప్పి... నీ మనసును మోసం చేయగలవేమో కానీ, నన్నుకాదు విక్రమ్! ఆమె సుఖంగా ఉండటం నువ్వు సహించలేక పోతున్నావు. నీలా ఆమె కూడా తనలో తానే కుమిలిపోతూ... దిగులుగా... విచారంగా ఉంటుందనుకున్న నీకు, ఆమె సంతోషంగా ఉండటం చూసేసరికి... ఆమెపై ఓ విధమైన ద్వేషం కలిగింది కదూ...?

"నా ఉద్దేశం..." అంటున్న వాడి మాటలను వినిపించుకోకుండా.

"నాకు తెలుసు విక్రమ్. నీ బలహీనతను కప్పిపుచ్చాలని చూడకు.

నిజం చెప్పాలంటే ఇందులో వందన తప్పేముంది..

కోరుకున్న మనిషితో పెళ్ళి కాలేదని, ఆమె జీవితంలోకి వెతుక్కుంటూ వచ్చిన వసంతాన్ని కాలదన్నాలా...?

ఎంత స్వార్థంరా నీది...?

నిజంగా ఆమెను నువ్వు ప్రేమించి ఉంటే... ఈరోజు ఆవిడ సంతోషాన్ని చూసి తృప్తిపడాలి.

ఒక నిజాన్ని గ్రహించు విక్రమ్!

ఆధునిక సమాజంలో... స్త్రీ, పురుషులిరువురూ కలిసికట్టుగా పయనం సాగించే అణుయుగంలో స్నేహాలు ... పరిచయాలూ... ప్రేమలూ లాంటి పరస్పరాకర్షణలు ఏర్పడటం సహజమే!

అలాగని ప్రేమికులైన ప్రతీ జంట దంపతులు కాలేరు.

అంత మాత్రాన ప్రేమించిన నేరానికి బలి పశువులై పోవాలా....?

ఎంతో తెలివిగలవాడి వనుకున్న నువ్వు... నీ జీవితాన్ని పాడుచేసుకోవడమే కాకుండా ... నిన్ను ప్రేమించిన నేరానికి ఆమె జీవితంలో కూడా నిప్పులు పోయాలని చూస్తున్నావా....?

అంటే నీది నిజమైన ప్రేమ కాదన్నమాటేగా...?

పవిత్రమైన ప్రేమికుడు... ప్రియురాలి జీవితంలో వెన్నెల వానలు కురియాలని కోరుకుంటాడు కానీ... అమావాస్య చీకట్లను చూడాలనుకోడు.

గతంలోని చేదును మననం చేసుకుంటూ... భవిష్యత్తుని నరకం చేసుకోవడం విజ్ఞుల లక్షణం కాదు.

ఆమెతో నీ స్నేహాన్ని ఓ తీయని స్వప్నంలా గుండెలో పదిలపరుచుకో. ఇంకా ఇష్టాన్ని చంపుకోలేక పోతే... ఓ స్నేహితుడిలా... ఆత్మీయుడిలా వాళ్ళింటికెళ్ళి... మామూలుగా పలకరించి రా! అంతకుమించి ఎక్కువ ఆశించి ఆమె జీవితాన్ని నరకమయం చెయ్యొద్దు. అదృష్టమో... దురదృష్టమో ... కోరుకున్న మనిషి సాంగత్యం లభించలేదు.

అంతమాత్రాన జీవితం రసహీనమైందని కలతచెందాలా...? ఆ వలపును మరో మలుపుకు మళ్ళించి నీ జీవితాన్ని సుందరమయం చేసుకోడానికి ప్రయత్నించు.

ఇకనైనా మనసు మార్చుకొని... ఆపేసిన నీ చదువును మళ్ళీ కంటిన్యూ చెయ్యి. త్వరలోనే నిన్నో గొప్ప లాయరుగా చూడగలగాలి మేమంతా. నీ వందన కోరుకునేదీ అదే" అంటూ ఆగేడు.

విక్రమ్ శూన్యంలోకి చూస్తూ... ఆలోచనలో మునిగిపోయాడు.

ఆ సమయంలో అతన్ని ఒంటరిగా ఉంచడమే ఉత్తమమన్న అభిప్రాయంతో నేనూ, ప్రదీప్ గదిలోంచి బైటపడ్డాము.

ఆ మధ్యాహ్నం భోజనాల సమయంలో కూడా విక్రమ్ మౌనంగానే ఉన్నా... మొహంలో మాత్రం ఓ విధమైన నిశ్చింత కనిపించింది.

సాయంత్రం గబగబా తయారై... "అక్కా! నేనలా బైటకెళ్ళి... స్వీట్సూ... పువ్వులూ కొనుక్కొస్తాను. నువ్వు రెడీగా ఉండు" అంటుంటే "ఎక్కడికి రా?" అన్నాను ఆత్రంగా.

ఒక్క క్షణం నావంక చూసి... ఆ వెంటనే చూపు మరల్చి ... "బావ చెప్పిన మాటల్లో ఎంతో నిజముందక్కా! రేపే వెళ్ళి స్టడీస్ కంటిన్యూ చెయ్యాలనుకుంటున్నాను. వెళ్ళే లోపుగా ఒక్కసారి వందనను పలకరించి..." అంటున్న వాడి కళ్ళలో తళుక్కున మెరిసిన కాంతిని గుర్తించేను.

చాలారోజుల తరువాత విక్రమ్‌లో వచ్చిన మార్పును చూసిన నా కళ్ళనుంచి రెండు ఆనందాశ్రువులు జారిపడ్డాయి.

నా మనసు మాత్రం ప్రదీప్‌ని తలచుకొని మరోసారి గర్వంతో పొంగిపోయింది.

*






దుఃఖం

చెల్లెలు రీమా మరణం తనకి షాకిచ్చిందంటుంది డింపుల్.

24 ఏళ్ళ రీమా నిరాశానిస్పృహలకు తట్టుకోలేక యాంటీ-డిప్రెసెంట్స్ వాడుతూండేది.

అక్కలాగ సినీ నటికాలేనందుకు, డింపుల్‌లా ఫస్ట్ ఫిలిం గోల్డెన్ జూబ్లీ కానందుకు, అక్కలా సినీ కారీర్‌ని ఎంజాయ్ చేయలేకపోతున్నందుకు తరమా బాధపడ్తూ వుండేది.

అక్క పిల్లలంటే రీమాకి ఎంతో ఇష్టం అట. చిన్నిని పోగొట్టుకున్న దుఃఖంలో వాళ్ళింకా తేరుకోవటంలేదు.

పూర్ రీమా!

—శ్రీబా